జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
శుక్రవారం | 26 | సెప్టెంబర్ | 2025 ◆ పేజీలు : 5

## పోలీస్ కుటుంబాలకు ఉచిత ఈ ఎన్ టి వైద్య పరిక్షలు పోలీస్ కమిషనర్ సునీల్ దత్



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** ప్రవీణ్ ఈ ఎన్ టి హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చెవి,ముక్కు, గొంతు పరిక్షల ఉచిత వైద్య శిబిరాన్ని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ప్రారంభించారు.పోలీస్ కమిషనర్ సూచనల మేరకు పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో గురు వారం వంద మంది పోలీస్ కుటుంబ సభ్యులు పాల్గొని పరీక్షలు చేయించుకు న్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ

మిగతా 2 లో...





# కల్లూరు పట్టణంలో మంత్రి పొంగులేటి పర్యటన

**షాది ఖానా ప్రారంభో త్సవం,అంబేద్కర్ లైబ్రరీ భవన శంకుస్థాపన చేసిన రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**కల్లూరు, సెప్టెంబర్ 25, ప్రజాజ్యోతి:** స్థానిక ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులకు ఆశా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నోట్ బుక్స్ పంపిణీ చేశారు.కల్లూరు పట్టణంలో పలు కార్యక్రమాలను ప్రారంభించి శంకుస్థాపనలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి. ఒక మధ్య తరగతి రైతు కుటుంబంలో నారాయణ పురం కృక్ గ్రామంలో జన్మించి ప్రభుత్వ పాఠశాలల్లో మరియు కళాశాలలో విద్యా ఆభ్యాసంతో పాటు విద్యార్థి దశలోనే విద్యార్థి సంఘానికి నాయకుడుగా పోటీ చేసి రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం క్యాబినెట్ లో ముఖ్య భూమిక పోషిస్తున్న రాష్ట్ర మంత్రి శ్రీనివాసరెడ్డి విద్యార్థులతో చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తుకు చేసుకున్నారు. ప్రతిరోజు కళాశాలకు నాలుగు కిలోమీటర్లు తనకున్న పాత సైకిల్ పై మిత్రులతో ప్రయాణం తల్లిదండ్రుల తో వ్యవసాయ పనులు పాల్గొనటం గుర్తు చేసుకున్నారు. పొంగులేటి మాట్లాడుతూ విద్యార్థులను ఉద్దేశించే సత్తుపల్లి నియోజకవర్గంలో దాదాపు వ్యవసాయ బ్యాక్ గ్రౌండ్ తో ఎకరం రెండు ఎకరాల వ్యవసాయం వ్యవసాయ కూలీలుగా నిత్యం తల్లిదండ్రులు వ్యవసాయ పనులు ప్రయాసతో ఆశతో పిల్లల ప్రయోజనం కోసం జీవిత గమ్యానికి ఏమి కావాలి అని నిర్ణయించుకుంటారు. ఉదాహరణకు సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్ కొద్దిపాటి సంపాదనలో మేము సైతం అంటూ ముందుకు వచ్చి ఈనాడు ప్రజా జీవితంలో ఆశ స్వచ్ఛంద సంస్థ ద్వారా తమ వంతు సేవ చేస్తున్నారని అన్నారు.ఎమ్మెల్యే మట్ట రాగమయి అంటే నియోజకవర్గం ఆడపడుచు అన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా వైద్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తుంది. నాస్వార్థం నా ఆశ నా ప్రాంతంలో నేను సద్వినియోగం చేయాలి అనే తపన నలుగురికి మంచి జరిగితే ఆ విషయం నా దృష్టికి వస్తే నేను సాయం చేస్తాను అని పొంగులేటి అన్నారు.వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ సత్తుపల్లి బంగారు పల్లి కొనియాడారు. ఇక్కడే పుట్టి ఇక్కడే పెరిగి రాష్ట్ర ప్రభుత్వంలో ఎదురులేని శక్తిగా సేవా కార్యక్రమంలో ముందుండే వ్యక్తి పొంగులేటి శీనన్న అని అన్నారు.ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్ మాట్లాడుతూ ఈ ప్రాంతానికి అన్నా అంటే నేనున్నానంటూ ప్రతి విషయంలో

మిగతా 2 లో...

## సంస్కృతి సాంప్రదాయాలకు నిలయంగా మిస్ట్ కళాశాల

- ఘనంగా మిస్ట్ కళాశాలలో బతుకమ్మ వేడుకలు




2 లో...

## పెరిగిన భూముల ధరలకు అనుగుణంగా మార్కెట్ విలువ సవరణ

**అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి**

- భూ భారతి దరఖాస్తులను పరిష్కరించి అర్హులకు భూ హక్కుల కల్పన
- డీలర్లు మాత్రమే రేషన్ షాపులను నడపాలి
- రెవెన్యూ శాఖలోని పలు అంశాలపై అధికారులతో సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్




**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక పెరిగిన భూముల ధరలకు అనుగుణంగా మార్కెట్ విలువ సవరణ ప్రతిపాదనలు తయారు చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ

మిగతా 2 లో...

## పోలీస్ కుటుంబాలకు ఉచిత ఈఎన్ టి వైద్య పరిక్షలు పోలీస్ కమిషనర్ సునీల్ దత్



(మొదటి పేజీ తరువాయి...)

పోలీస్ సంక్షేమ కార్యక్రమంలో భాగంగా పోలీస్ సిబ్బందికి కోసం ఈ ఎన్ టి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.నిత్యం విధి నిర్వహణలో వుండే పోలీస్ సిబ్బందికి తమ చెవి,ముక్కు,గొంతు వంటి చిన్న సమస్యలను కూడా నిర్లక్ష్యం చేయకుండా వైద్య నిపుణుల సలహా,సూచనలతో ఆరోగ్యవంతమైన జీవన విధానాన్ని అలవార్చుకోవాలని అన్నారు.సమస్యలతో బాధపడుతున్న వారు ఈ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని పోలీస్ సిబ్బందికి సూచించారు.కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లా అండ్ అర్డర్ ప్రసాద్ రావు,అడిషనల్ డీసీపీ అడ్మిన్ రామానుజం, ఏఆర్ అడిషనల్ డీసీపీ కుమారస్వామి,విజయబాబు,ఏఆర్ ఏసీపీ నర్సయ్య, సుశీల్ సింగ్,ఇన్స్పెక్టర్ మోహన్ బాబు,ఆర్ఐలు కామరాజు,శ్రీశైలం,సాంబశివరావు,నాగుల్ మీరా,డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ వేణుమాధవ్ తదితరులు పాల్గొన్నారు.

## పెరిగిన భూముల ధరలకు అనుగుణంగా మార్కెట్ విలువ సవరణ

(మొదటి పేజీ తరువాయి...)

మందిరంలో అదనపు కలెక్టర్, రెవెన్యూ శాఖలోని పలు అంశాలపై అధికారులతో సమావేశం నిర్వహించారు.భూముల మార్కెట్ విలువ సవరణ, నిషేధిత భూముల జాబితా రిజిస్టర్ (22(ఎ)), భూ భారతి దరఖాస్తుల పరిష్కారం,రేషన్ షాపుల పర్యవేక్షణ, జాతీయ రహదారుల కోసం సేకరించిన భూములను మ్యూటేషన్ చేయడం వంటి పలు అంశాలపై అదనపు కలెక్టర్ చర్చించి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో సర్వే నెంబర్ వారీగా అధ్యయనం చేసి భూముల విలువ సవరణ ప్రతిపాదనలు తయారు చేయాలని ఆదేశించారు. భూముల విలువ సవరణ ప్రతిపాదనలు సహేతుకంగా తయారు చేయాలని, పెరిగిన భూముల ధరలకు అనుగుణంగా మార్కెట్ విలువ పకడ్బందీగా నిర్ణయించాలని అదనపు కలెక్టర్ తెలిపారు.జాతీయ రహదారులకు సంబంధించి సేకరించిన భూముల మ్యూటేషన్ త్వరగా పూర్తి చేయాలని అన్నారు. జిల్లాలో వివిధ అభివృద్ధి పనుల నిమిత్తం సేకరించిన భూములను ఆయా శాఖల పేరు మీద మ్యూటేషన్ చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ సంస్థల ఆధ్వర్యంలో ఉన్న భూముల మ్యూటేషన్ తక్షణం పూర్తి చేయాలని అన్నారు. 22(ఎ) రిజిస్టర్ రూపకల్పనలో ఎలాంటి లోటు పాట్లు లేకుండా చూడాలని అన్నారు. ప్రభుత్వ భవనాల వివరాలు డోర్ నెంబర్ తో సహా వీటిలో నమోదు చేయాలని అన్నారు. భూ భారతి దరఖాస్తులను వేగంగా పరిష్కరించి అర్హులకు భూ హక్కులను కల్పించాలని అన్నారు.మండలంలో ఉన్న రేషన్ షాపులను తహసిల్దార్ క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని అన్నారు. రేషన్ షాపులను ప్రభుత్వం ఆథరైజ్ చేసిన డీలర్లు మాత్రమే నడపాలని అన్నారు.అక్టోబర్ చివరి నాటికి జిల్లాలో ఉన్న అన్ని రేషన్ షాపులను తనిఖీ పూర్తి చేసి నివేదిక అందించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా రిజిస్ట్రార్ రవీందర్ రావు, జిల్లా పౌర సరఫరాల అధికారి చందన్ కుమార్, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, కలెక్టరేట్ ఏఓ కె.శ్రీనివాసరావు, సబ్ రిజిస్ట్రార్ లు,తహసిల్దార్ లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## కూసుమంచి రామాలయానికి రూ. 5 లక్షల విరాళం అందజేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



**పాలేరు ఆర్సి, సెప్టెంబర్ 25, ప్రజాజ్యోతి:** కూసుమంచి మండల కేంద్రంలో నిర్మాణంలో ఉన్న శ్రీ సీతా రామచంద్రస్వామి ఆలయానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి రూ.5 లక్షల విరాళం అందజేశారు. గురువారం ఉదయం ఖమ్మం క్యాంపు కార్యాలయంలో కమిటీ సభ్యులకు ఆయన విరాళం అందజేశారు.కమిటీ సభ్యులు ఈ విరాళానికి కృతజ్ఞతలు తెలిపారు. సీతారామచంద్రుల దీవెనలు ఎల్లప్పుడూ మంత్రి శ్రీనివాస రెడ్డి పై ఉండాలని వారు కోరుకున్నారు.

# కల్లూరు పట్టణంలో మంత్రి పొంగలేటి పర్యటన





(మొదటి పేజీ తరువాయి...)

అన్నగా అండగా ఉంటున్న శీనన్నకు కృతజ్ఞతలు తెలిపారు. ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరావు సమన్వయంతో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం గెలుపుకు బిఆర్ఎస్ ఓటమికి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య కారణం అని ఎమ్మెల్యే మట్టా రాగమయి అన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కళాశాలలో విద్యార్థుల వినతి మేరకు ప్రభుత్వం హాస్టల్ వసతి కొత్త క్లాస్ రూమ్స్ ఏర్పాటు, డిజిటల్ క్లాసుల మెటీరియల్ ఏర్పాటు లోటు పోస్టుల ఏర్పాటు చేయాలని అధికార యంత్రాంగానికి ఆదేశించారు. 15 రోజుల్లో హాస్టల్ బిల్డింగ్ నియోజకవర్గ ఎమ్మెల్యేతో కలిసి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శంకుస్థాపన చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం కల్లూరు సబ్ డివిజన్ కార్యాలయం పక్కన అంబేద్కర్ లైబ్రరీ మరియు రీడింగ్ రూమ్స్ కు శంకుస్థాపన,వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో బతుకమ్మ సంబరాల్లో పాల్గొని ఆడపడుచులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి, దయానంద్ వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, ఖమ్మం జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ కుమార్, కల్లూరు సబ్ డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఎమ్మార్వో పులి సాంబశివుడు ఎంపీడీవో సురేష్,వ్యవసాయ అధికారి రూప,ప్రభుత్వ అధికారులు ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పసుమర్తి చందర్రావు ఏఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, సత్తుపల్లి ఏఎంసి చైర్మన్ దోమ తొట్టి ఆనందబాబు,కల్లూరు మండలం కాంగ్రెస్ నాయకులు అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి, ఏనుగు సత్యంబాబు, చెన్నూరు కాంగ్రెస్ నాయకులు కె.వి.ఆర్, వీరబాబు, మైనార్టీ నాయకులు ముస్లిం మత పెద్దలు కల్లూరు మండలం కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## సంస్కృతి సాంప్రదాయాలకు నిలియంగా మిస్ట్ కళాశాల



**సత్తుపల్లి, సెప్టెంబర్25 (ప్రజాజ్యోతి):** మండల పరిధిలోని కొత్తూరు గ్రామంలో గల మిస్ట్ అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలో బతుకమ్మ వేడుకలను అంగరంగ వైభవంగా గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని 270మంది విద్యార్థులను 54 టీములుగా డిప్లమా,బిటెక్ చదువుతున్న విద్యార్థులు అంగరంగ వైభవంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చలసాని హరికృష్ణ, కరస్పాండెంట్, మేనేజింగ్ డైరెక్టర్ చలసాని సాంబశివరావులు హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్ర సంస్కృతికి సాంప్రదాయాలకు నిలమైన బతుకమ్మ పండుగ ఘనంగా నిర్వహించడం, రాబోయే తరాలకు సంప్రదాయాలను అందించటం గొప్ప వరమని, పూలను దేవుళ్ళుగా పూజించే ఆనవాయితీ ఈ ఒక్క పండుగకు మాత్రమే ఉన్నదని అన్నారు. తంగేడు, గునుగు, బంతి,చామంతి, కట్ల,సంపంగి, మొల్ల,సీత జడలు,రుద్రాక్ష,పోక బంతి, మల్లె,మందారం,మరువం, పారజాతం, కమలం, తామర, గన్నేరు,గుమ్మడి,గులాబి, పట్టుకుచ్చులు, వివిధ రంగులతో త్రికోణ ఆకారంలో పేర్చి, బతుకమ్మ ఆడి, పాడటంతో కళాశాల మొత్తం సందడి వాతావరణం నెలకొన్నది. ఉమెన్ వెల్ఫేర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమం బతుకమ్మ పేర్చిన ఆకృతిలో మొదట, ద్వితీయ,తృతీయ, బహుమతులను కళాశాల యజమాన్యంతో విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఉమెన్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ టి పద్మజ్యోతి,కమిటీ సభ్యులు శ్రీదేవి,నిరోషా, సుజాత, పావని ,ఐపి ఏ క్యూ కోఆర్డినేటర్ డాక్టర్ ఎంవి రామచంద్రరావు,వివిధ విభాగాల ఆధిపతులు, అధ్యాపకులు, బోధ నేతర సిబ్బంది,విద్యార్థిని, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇంటూరి భద్రమ్మ దశదిన కర్మలో పాల్గొన్న మాజీ ఎంపీ నామ

- **ఇంటూరి శేఖర్ మాతృ మూర్తికి నామ ఘన నివాళ్లు**





**పాలేరు ఆర్సి సెప్టెంబర్ 25 ప్రజాజ్యోతి** కూసుమంచి మండలం, గోపాలరావుపేట లో జరిగిన జిల్లా బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్ మాతృమూర్తి భద్రమ్మ దశదిన కర్మకు గురువారం బీఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి పువ్వాడ అజయ్, ఎమ్మెల్సీ తాత మధు, మాజీ ఎమ్మెల్యేలు కందాల ఉపేందర్ రెడ్డి, చంద్రావతి హాజరై భద్రమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం శేఖర్ కుటుంబ సభ్యులను నామ పరామర్శించినారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్జెసి కృష్ణ, బానోతు మంజుల బిఆర్ఎస్ నాయకులు పగడాల నాగరాజు బి రెడ్డి నాగచంద్రారెడ్డి, మల్లిడి వెంకటేశ్వర్లు, బెల్లం వేణుగోపాల్, ఉన్నం బ్రహ్మయ్య, వరప్రసాద్, భాషబోయిన వీరన్న, ఆసిఫ్ పాషా, మరికంటి రేణుబాబు, గొడ్డేటి మాధవరావు, జర్పుల బాలాజీ, బానోతు కిషన్ నాయక్, బజ్జూరి రామిరెడ్డి, మోహన్,కాసాని సైదులు, పడి శాల గోపి, ఉడుగు వెంకటేశ్వర్లు, దాసరి వెంకన్న, బాలకృష్ణ, కొండ సత్యం, కిరణ్ రెడ్డి, రేగళ్ల కృష్ణ ప్రసాద్, సోషల్ మీడియా బాలకృష్ణ, ఆర్మీ రవి, మాదాసు ఆదాం తో పాటు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, శ్రేయోభిలాషులు హాజరై భద్రమ్మ కు ఘన నివాళ్లు అర్పించారు.

# కలెక్టర్ ని విన్నవించుకుంటున్న పంచాయతీ కార్యదర్శులు

**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి:** తెలంగాణ రాష్ట్రంలో బతుకమ్మ అతిపెద్ద పండుగ. గ్రామాల్లో మహిళలు అత్యంత వైభవంగా జరుపుకునే పండుగ బతుకమ్మ, ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డాక బతుకమ్మను రాష్ట్ర పండుగగా గుర్తించి రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం జనాభాకనుగుణంగా గ్రామ పంచాయతీల్లో ఉన్న జనరల్ ఫండ్ నుంచి నిధులు వాడుకునే వెసులుబాటు ఉండడంతో గ్రామాల్లో సర్పంచులు,పంచాయతీ కార్యదర్శులు బతుకమ్మ పండుగ వేడుకల కోసం ఘనంగా ఏర్పాట్లు చేశారు. సర్పంచ్ పదవి కాలం ముగిసి నెలలు దాటినా ఇంతవరకు ఎన్నికలు నిర్వహించ లేదు. అప్పటి నుంచి పంచాయతీ కార్యదర్శులే అప్పులు తెచ్చి గ్రామపంచాయతీలను నెట్టుకొస్తున్నారు. కాగా గ్రామాల్లో సర్పంచులు లేకపోవడంతో గ్రామాలకు వచ్చే సెంట్రల్ ఫైనాన్స్, స్టేట్ ఫైనాన్స్ ఫండ్స్ నిలిచిపోయాయి. కాగా బతుకమ్మ వేడుకలు ప్రారంభ దృష్ట్యా,పంచాయతీ కార్యదర్శులకు గుబులు పుట్టుకుంది.పంచాయతీ ఖాతాల్లో డబ్బులు లేకపోవడం,ఉన్న




ఖాతాలను ప్రభుత్వం ఫ్రీజ్ చేయడంతో కార్యదర్శులు తలలు పట్టుకుంటున్నారు. ప్రభుత్వ ఉన్నతాధికారులు బతుకమ్మకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని ఆదేశాలు ఇస్తున్న క్షేత్రస్థాయిలో అవి అమలు అయ్యేలా కనిపించడం లేదు. పైసలే లేవని..పండుగ నిర్వహణ ఎలా చేయాలని పంచాయతీ కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో గ్రామ పంచాయతీలకు గాను పెద్ద గ్రామ పంచాయతీలకు 50 వేలు,చిన్న గ్రామ పంచాయతీలకు సుమారు 20 వేల వరకు ఖర్చు అవుతుందని, ఇప్పటికే అప్పులు చేసి గ్రామపంచాయతీల్లో చిన్న,చితకా పనులు చేశామని, పండుగ కోసం మళ్లీ అప్పులు తెచ్చి ఏర్పాట్లు చేయాలంటే ఆర్థిక భారం తలకు మించిన భారంగా మారుతుందని కార్యదర్శులు ఆవేదన చెందుతున్నారు.ప్రత్యేకాధికారులు ఉన్న వారు ఆర్థిక విషయాల్లో పట్టించుకోవడం లేదని వాదన.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన మొదటి సంవత్సరం బతుకమ్మ పండుగ ఘనంగా నిర్వహించాలని గ్రామపంచాయతీకి రూ.50 వేలు స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ నిధుల నుండి విడుదల చేస్తున్నట్లు ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేయగా, పంచాయతీ కార్యదర్శులు ఘనంగా ఏర్పాట్లు చేశారు. జిపి ఖాతాలు ప్రభుత్వం ఫ్రీజ్ చేయడంతో సంవత్సరం గడిచినా నిధులు ఇంకా ట్రెజరీలోనే మూలుగుతున్నాయి. మళ్లీ పండుగ రూపంలో కార్యదర్శుల నెత్తిన పిడుగు పడినట్లయింది. పండుగ నిర్వహణ కోసం ప్రత్యేక నిధులు విడుదల చేయాలని కార్యదర్శులు విజ్ఞప్తి చేస్తున్నారు.రాష్ట్రంలో మానసిక, ఆర్థిక ఒత్తిడి అనుభవిస్తున్న ఏకైక ఉద్యోగి పంచాయతీ కార్యదర్శులు మాత్రమే.నెలలుగా సెంట్రల్, స్టేట్ ఫైనాన్స్ నిధులు నిలిచిపోవడం జిపిల్లో డబ్బులు లేకపోవడంతో ఒక్కో పంచాయతీ కార్యదర్శి ఇప్పటి వరకు సుమారు రూ.2 లక్షల నుంచి 5 లక్షల వరకు అప్పులు తెచ్చి ఖర్చు పెట్టినట్లుగా సమాచారం.ఓ వైపు గ్రామాల్లో చిన్న సమస్య వచ్చినా ప్రజలు,నాయకులు విరుచుకుపడేది మరో వైపు ఉన్నతాధికారులు విరుచుకుపడేది కార్యదర్శులపైనే. ఎవరికి కోపం వచ్చినా బలయ్యేది జిపి కార్యదర్శులే, గ్రామాల్లో పనులు చేసి అప్పుల పాలయ్యామని, పండుగ నిర్వహణ అంటే చాలా కష్టంగా మారుతుందని పలువురు కార్యదర్శులు ఆవేదన చెందుతున్నారు. ప్రారంభమైన బతుకమ్మ పండుగ ఏర్పాట్లకు నిధులు విడుదల చేయాలని జిపి కార్యదర్శులు కోరుతున్నారు.

## చిన్నారులు ఆశీర్వదించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**తల్లాడ, సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి):** తల్లాడ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పొట్టేటి బ్రహ్మారెడ్డి,సంధ్యారాణి దంపతుల కుమారుడు వెంకటరామిరెడ్డి పంచల వేడుక, కుమార్తె ప్రత్యూష రెడ్డి పుష్పాలంకరణ వేడుక కార్యక్రమం తల్లాడ పట్టణంలోని జివిఎస్ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హాజరై చిన్నారులకు అక్షింతలు వేసి దీవించారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, తల్లాడ మండల నాయకులు తుమ్మలపల్లి రమేష్, లక్ష్మీపురం మాజీ సర్పంచ్ ఓబుల సీతారామిరెడ్డి, మూకర ప్రసాద్, తదితరులు ఉన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకుడు అడపా అనిల్ చౌదరి



**తల్లాడ, సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి ):** తల్లాడ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పొట్టేటి బ్రహ్మారెడ్డి,సంధ్యారాణి దంపతుల కుమారుడు వెంకటరామిరెడ్డి పంచల వేడుక, కుమార్తె ప్రత్యూష రెడ్డి పుష్పాలంకరణ వేడుక కార్యక్రమం తల్లాడ పట్టణంలోని జివిఎస్ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన విభాగం నాయకులు అడపా అనిల్ చౌదరి హాజరై చిన్నారులకు అక్షింతలు వేసి దీవించారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు కాపా సుధాకర్, మండల నాయకులు, తదితరులు ఉన్నారు.

## ఇంటూరి భద్రమ్మ దశదిన కర్మలో పాల్గొన్న మాజీ ఎంపీ నామ

- **ఇంటూరి శేఖర్ మాతృమూర్తికి నామ ఘన నివాళ్లు**





**నేలకొండపల్లి, సెప్టెంబర్ 25( ప్రజా జ్యోతి ):** కూసుమంచి మండలం, గోపాలరావుపేట లో జరిగిన జిల్లా బీఆర్ఎస్ పార్టీ నాయకులు,మాజీ డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్ మాతృమూర్తి భద్రమ్మ దశదిన కర్మకు గురువారం బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత,ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి పువ్వాడ అజయ్,ఎమ్మెల్సీ తాత మధు,మాజీ ఎమ్మెల్యేలు కందాల ఉపేందర్ రెడ్డి, చంద్రావతి,హాజరై భద్రమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం శేఖర్ కుటుంబ సభ్యులను నామ పరామర్శించినారు.ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్జెసి కృష్ణ,బానోతు మంజుల బిఆర్ఎస్ నాయకులు పగడాల నాగరాజు బి రెడ్డి నాగ చంద్రారెడ్డి,మల్లిడి వెంకటేశ్వర్లు,బెల్లం వేణుగోపాల్,ఉన్నం బ్రహ్మయ్య,వరప్రసాద్, భాషబోయిన వీరన్న,ఆసిఫ్ పాషా,మరికంటి రేణుబాబు,గొడ్డేటి మాధవరావు, జర్పుల బాలాజీ,బానోతు కిషన్ నాయక్,బజ్జూరి రామిరెడ్డి, మోహన్,కాసాని సైదులు, పడి శాల గోపి,ఉడుగు వెంకటేశ్వర్లు,దాసరి వెంకన్న,బాలకృష్ణ,కొండ సత్యం, కిరణ్ రెడ్డి,రేగళ్ల కృష్ణ ప్రసాద్,సోషల్ మీడియా బాలకృష్ణ,ఆర్మీ రవి,మాదాసు ఆదాం తో పాటు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు,శ్రేయోభిలాషులు హాజరై భద్రమ్మ కు ఘన నివాళ్లు అర్పించారు.

## రైతు సొసైటీలో మిస్టరీ

- **కనపడని డబ్బులు ఆందోళన చెందుతున్న రైతులు..**



**నేలకొండపల్లి,సెప్టెంబర్25( ప్రజా జ్యోతి ):** మరణించిన సీఈఓ అకౌంట్లోకి ఎలా చేరాయి.రైతుల డబ్బులు ఎవరు మింగారు రైతులకు అండగా ఉండాల్సిన సొసైటీ ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది. ట్రాన్స్‌పోర్ట్ బస్తా టిక్కీల పేరుతో రైతుల నుంచి వసూలు చేసిన డబ్బులు ఎక్కడికో మాయం కావడం గ్రామ ప్రజల్లో ఆందోళన కలిగిస్తుంది.వివరాల్లోకి వెళ్తే నేలకొండపల్లి మండలం చెన్నారం గ్రామ సొసైటీలో వెలుగు చూసిన ఘటన రైతులు డైరెక్టర్లు మాట్లాడుతూ,గత నాలుగు సంవత్సరాలుగా ట్రాన్స్ పోర్ట్ బస్తా టిక్కీల డబ్బులు రైతులకు ఇవ్వట్లేదని సొసైటీ ఖాతాల్లోకి వెళ్లాల్సిన ₹2,70,000 (రెండు లక్షల డెబ్బై వేల రూపాయలు) సొసైటీ చైర్మన్ నాకు తెలియదని సి ఓ ఎకౌంట్లో పడ్డాయని అంటున్నాడని రైతుల ఆవేదన,చెందుతున్నారు.ఈ మొత్తం డబ్బులు ఎక్కడికి వెళ్లాయి,నిజంగా సొసైటీ అధికారుల ఖాతాల్లోకి చేరాయా,లేక ఎవరు మింగేశారా,అనే అనుమానాలు పెరుగుతున్నాయి. డైరెక్టర్లు రైతులు ఈ విషయంపై సొసైటీ చైర్మన్ దృష్టికి తీసుకెళ్లి వినతిపత్రం సమర్పించారు.అయినా సరైన సమాధానం రాలేదని వారు చెబుతున్నారు. ఇప్పుడు డైరెక్టర్లు,రైతులు కలిసి ఉద్యమానికి సన్నద్ధమవుతున్నారు. గ్రామంలో అందరి నోట ఇదే చర్చ.కష్టపడి పండించిన పంటను అమ్మి రైతులు తెచ్చుకున్న డబ్బులు ఇలాగే పోతే ఎలా,అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. సొసైటీలలో పారదర్శకత ఉండాలని,ప్రతి రూపాయి ఖాతా వివరాలు రైతులకు చూపాలని వారు డిమాండ్ చేస్తున్నారు.రైతు చెమట చిందించాక వచ్చే డబ్బు ఒక్క రూపాయి కూడా దుర్వినియోగం కాకూడదు. ఆ డబ్బులు తిరిగి రైతులకే చేరేలా అధికారుల తక్షణ చర్యలు,అవసరం అని గ్రామస్థులు కోరుతున్నారు.

## సెప్టెంబర్ 26న వీరనారి చాకలి ఐలమ్మ జయంతి

- **జిల్లా బీసీ అభివృద్ధి అధికారిణి జ్యోతి**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** నేడు వీరనారీ చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు నిర్వహిస్తున్నామని జిల్లా బీసీ అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఖమ్మం వైరా రోడ్డులోని ప్రభుత్వ వైద్య కళాశాల ఎదురుగా ఉన్న వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద జయంతి వేడుకలు నేడు శుక్రవారం ఉదయం 9.00 గంటలకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి ప్రజలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని బీసి అభివృద్ధి అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఎంపీడీవోగా గోపిశెట్టి సుస్మిత..?

- **శుభాకాంక్షలు తెలిపిన పలువురు నేతలు..**



**తల్లాడ, సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి ):** రాష్ట్ర ప్రభుత్వం గ్రూపు 1 సర్వీసుల పోస్టులకు ఎంపికైన అభ్యర్థుల జాబితాను అధికారికంగా ప్రకటించింది. ఈ నేపథ్యంలో ఖమ్మం జిల్లా తల్లాడ పట్టణానికి చెందిన గోపిశెట్టి సుస్మిత ఉద్యోగంకు ఎంపికైంది. ఈ సందర్భం గా ప్రభుత్వం మార్కుల ఆధారంగా పోస్టులను ప్రకటించనున్నారు. ఈ మేరకు ఆమెకు ఎంపీడీవో ఉద్యోగం వచ్చే అవకాశాలు మెండుగా ఉన్నా యి. చిన్ననాటి నుండి ఎంతో కఠోర శ్రమతో చదివిన ఆమె గ్రూప్ వన్ ఉద్యోగానికి ఎంపికైంది. తల్లాడ పట్టణానికి చెందిన సుస్మితకు ఉద్యోగం రావడం పట్ల తల్లిదండ్రులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు, విజయలక్ష్మి దంపతులకు, కుమారుడు గోపిశెట్టి సుశ్రీత్ కు, పలువురు ప్రజా ప్రతినిధులు వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

## ఈ నెల 27న కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

- **జిల్లా బీసీ అభివృద్ధి అధికారిణి జ్యోతి**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** ఈ నెల 27న కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు నిర్వహించనున్నట్లు జిల్లా బీసీ అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఖమ్మం లకారం ట్యాంక్ బండ్ వద్ద ఉన్న కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద జయంతి వేడుకలు ఈ నెల 27న ఉదయం 9.00 గంటలకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి ప్రజలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని ప్రకటనలో పేర్కొన్నారు.

## అకాల వర్షాలతో అన్నదాతలు ఆందోళన

- ఎకరాకు రూ.25 వేల నష్టపరిహారం ఇవ్వాలి
- సీపీఎం డిమాండ్



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** రాష్ట్రంలో కురుస్తున్న అకాల వర్షాలకు పత్తి, మిర్చి,వరి,పెసర పంటలు దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయారని సీపీఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ అన్నారు.మండలంలోని కస్నా తండా,తనగంపాడు గ్రామాల్లో అకాల వర్షాలకు దెబ్బతిన్న పత్తి పంటను సీపీఎం ఆధ్వర్యంలో గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ... ఆరుగాలం పండించిన పంట నేలపాలు కావడంతో రైతుల బాధ వర్ణనాతీతం అన్నారు.ఖమ్మం జిల్లాకు ముగ్గురు మంత్రులు ఉన్నారని, అందులో ప్రత్యేకంగా వ్యవసాయ శాఖ మంత్రి ఖమ్మం జిల్లాలో ఉన్నారని కానీ, రైతులకు పూర్తిస్థాయిలో న్యాయం జరగటంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నష్టపోయిన పంటల వివరాలను క్షేత్రస్థాయిలో అంచనాలు వేసి రైతులను ఆదుకోవాలని మంత్రులకు విజ్ఞప్తి చేశారు.రైతులు ఎకరానికి 50వేల రూపాయల చొప్పున పెట్టుబడి పెట్టారని,పంటలు పూర్తిగా దెబ్బతిన్నందున రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉందని ప్రభుత్వం అర్థం చేసుకొని రైతులకు తగురీతిలో నష్టపరహారం అందించాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో సీపీఎం, రైతు సంఘం ఆధ్వర్యంలో ఆందోళనలు,పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు ఉరడీ సుదర్శన్ రెడ్డి,మండల అధ్యక్ష,కార్యదర్శులు తోట పెద్ద వెంకటరెడ్డి,ప్రతాపనేని వెంకటేశ్వర్లు,పలు ప్రజా సంఘాల నాయకులు భూక్య నాగేశ్వరరావు,వడ్లమూడి నాగేశ్వరరావు,కొండం కరుణాకర్,పొన్నం మురళీకృష్ణ,అవిరేణి గురవయ్య,నాగరాజు,పొన్నం భాస్కరరావు,ఏలూరు నాగేశ్వరరావు,మారుతి ఉపేందర్,కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్పీ ఉద్యోగ సాధించిన రాహుల్



**తల్లాడ, సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి ):** కృషిపట్టుదల,నిరీక్షణ ఐదు సంవత్సరాల అనంతరం గ్రూప్ వన్ విజయం. గురువారం ప్రకటించిన గ్రూప్ వన్ ఫలితాలలో తల్లాడకి చెందిన చింతా రాహుల్ ను డి.ఎస్.పి ఉద్యోగం వరించింది. మొదటి నుండి చదువులో చురుకుగా ఉండేవాడు 1నుండీ 4వ తరగతి వరకు యూనివర్సల్ విద్యాలయంలో ,5వతరగతి నుండి ఖమ్మాం కేంద్రీయ విద్యాలయంలో ఇంటర్మీడియట్ హైదరాబాద్ నారాయణ కాలేజీ లో బీటెక్ మల్లారెడ్డి కళాశాలలో చదివి,సివిల్ సర్వీస్ లక్షంగా ఢిల్లీ వాజీరామ్ లో కోచింగ్ తీసికొని మూడు సార్లు యూపీఎస్సీ ఎగ్జామ్ అట్టెంప్ట్ ఇచ్చినా ఫలితం రాలేదు. ఇటీవల నిర్వహించిన గ్రూప్ వన్ ఎగ్జామ్ రాసి విజయం సాధించాడు. అంతిమ లక్ష్యం సివిల్స్ అని తెలియజేయసాడు.

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్న వ్యక్తి అరెస్టు రిమాండ్ కు తరలింపు

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** ఖమ్మం రమణ గుట్టకు చెందిన సంకినేని మహేష్ అను వ్యక్తి తరచుగా గొడవలకు పాల్పడుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్నాడు. అదే క్రమంలో 22.09.25 న వికలాంగుల కాలనీ నందు పాత గొడవలను మనసులో పెట్టుకొని ప్రభాకర్ అనే వ్యక్తిని మహేష్ మరియు అతని స్నేహితులు కలిసి దాడి చేసి కొట్టడం జరిగింది. ఇవే కాకుండా మహేష్ పై ఇప్పటివరకు ఏడు కేసులలో నిందితుడిగా ఉన్నాడు.అతన్ని ఆర్గనైజ్డ్ క్రిమినల్ కింద అరెస్టు చేసి రిమాండ్ కి తరలించడం జరిగింది. అతనిపై రౌడీషీట్ కూడా తెరవబడుతుంది.యువతకు హెచ్చరిక అనవసరమైన గొడవలలో తలదూర్చి శాంతి భద్రతలకు ఎవరైనా విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకోబడుతుంది.

## వరి పంట పొలాలను పరిశీలించిన వ్యవసాయ శాఖ అధికారి రామడగు వాణి



**పాలేరు ఆర్సి సెప్టెంబర్ 25 ప్రజా జ్యోతి:** కూసుమంచి మండలంలోని ముత్యాలగూడెం గ్రామంలోని వరి పొలాలను మండల వ్యవసాయ అధికారి రామదుగు వాణి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరిలో కాండం తొలుచు పురుగును గమనించడం జరిగిందని కావున రైతులందరూ వెంటనే సస్యరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు.కాండం తొలుచు పురుగు యొక్క తల్లి పురుగు పసుపు లేదా ముదురు గోధుమ రంగులో ఉండి ముందు రెక్కలపై నల్లటి మచ్చలు కలిగి ఉంటుందని తెలిపారు. వీటి పిల్ల పురుగులు పిలక దశలో కాండంలోనికి చచ్చుకొని పోయి కణజాలాన్ని తినడం వల్ల మొవ్వులు ఎండిపోయి చనిపోతాయి. అంకురం నుండి పొట్ట దశలో ఈ పురుగు ఆశించినట్లయితే తెల్ల కంకులు ఏర్పడతాయి. ఈ పురుగు ఆశించిన మొవ్వులు పట్టుకోగానే తేలికగా వస్తాయి. పిలక దశలో ఒక చదరపు మీటర్ కి 10% మొవ్వులు చనిపోయినట్లయితే సస్యరక్షణ చర్యలు చేపట్టాలి. దీని నివారణకు కార్టప్ హైడ్రో క్లోరైడ్ 50%sp మందును ఎకరానికి 400 గ్రాములు చొప్పున లేదా క్లోరంట్రానిలిప్రోల్ 18.5%SC 60 మిల్లీలీటర్లు పిచికారి చేయడం ద్వారా ఈ పురుగు ఉధృతిని నివారించవచ్చని సూచించారు.అదే విధంగా ప్రస్తుతం వరిలో బ్యాక్టీరియా ఆకు ఎండు తెగులు ఆశిస్తున్నట్లు గమనించడం జరిగిందనీ, ఈ తెగులు ఆశించినప్పుడు ఆకుల పైన పసుపు రంగు మచ్చలు ఏర్పడి, అంచుల వెంబడి అలల మాదిరిగా ఎండిపోవడం జరుగుతుందనీ,ఈ తెగులు లక్షణాలు గమనించిన వెంటనే పైపాటుగా నత్రజని ఎరువును వేయడం తాత్కాలికంగా నిలిపివేయాలనీ సూచించారు.ఈ తెగులు పూర్తిగా నివారించడానికి ఎలాంటి మందులు లేవు అని రైతులు గమనించాలనీ, ఈ తెగులు లక్షణాలు తొలిదశలో గమనించినట్లైతే కొంతవరకు వ్యాప్తిని నివారించడానికి ప్లాంటమైసిన్ లేదా పోషమైసిన్ 0.2 గ్రా లేదా అగ్రీమైసిన్ 0.4 గ్రా లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలనీ చించారు.అలాగే వరి పంట పూతదశలో ఉన్నప్పుడు కాపర్ శిలీంధ్రనాశినులను పిచికారి చేయరాదనీ,ముఖ్యంగా ఈ తెగులు సమగ్ర యాజమాన్య చర్యలలో భాగంగా అఖరి దఫాగా పొటాష్ ఎరువును ఎకరానికి 15-20 కిలోలు వేయాలనీ, పొలంలో పాత నీరు తీసి కొత్తనీరు పెట్టడం చేపట్టాలనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## కుటుంబ కలహాలతో ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య






**బోనకల్, సెప్టెంబర్ 25, (ప్రజాజ్యోతి ):** కుటుంబ కలహాలతో ఓ వ్యక్తి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.ఈ ఘటన మండల పరిధిలోని నారాయణపురం గ్రామంలో చోటుచేసుకుంది.ఎస్ఐ పొదిలి వెంకన్న,తండ్రీ నరసింహారావు తెలిపిన వివరాలిలా ఉన్నాయి.మండలంలోని నారాయణపురం గ్రామానికి చెందిన సూర్యదేవరపు నరసింహారావుకు ఇద్దరు కుమారులు ఉన్నారు,అందులో పెద్ద కుమారుడు మురళీ(36) భార్య భర్తలు గత రెండు సంవత్సరాల నుండి కుటుంబ కలహాల నేపథ్యంలో తన తల్లి వద్ద ఉంటుందని పండుగకి రమ్మని మురళి తండ్రి నరసింహారావు పెద్దకోడలకి వైష్ణవికి ఫోన్ చేసి మనవడుని తీసుకోని రమ్మనగా కోడలు రానని చెప్పిందన్నారు,ఈ క్రమంలో జీవితంపై విరక్తి చెందిన మురళీ మనస్తాపంతో గురువారం మధ్యాహ్నం సుమరు 1గంట సమయంలో మద్యం సేవించి బయట నుండి వచ్చి ఇంట్లోకి వెళ్లి తలుపులు వేసుకున్నాడనీ మురళి తల్లి సుమరు 2:00 గంటలకు ఇంట్లోకి వచ్చి తలుపు తీసి చూడగా మురళి లుంగీతో ఉరి వేసుకొని ఉన్నట్లు తెలిపారు,మురళీ సాఫ్ట్వేర్ ఇంజనీర్ గా పనిచేస్తున్నాడు. తన కుమారుడి మరణంపై తమకు ఎలాంటి అనుమానం లేదని తన తండ్రీ నరసింహారావు తెలిపినట్లు ఎస్సై వెంకన్న తెలియజేశారు,ఈ ఘటనపై మృతుడి తండ్రి నరసింహారావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## చదువు మనిషికి మూడో నేత్రం

- మండల కాంగ్రెస్ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి



**ఎర్రుపాలెం, ప్రజా జ్యోతి:** పుస్తక పఠనం మనిషికి ఎంత విజ్ఞానాన్ని అందిస్తుందని చదువు మనిషికి మూడో నేత్రం అని ఏమి రెడ్డి సుధాకర్ రెడ్డి ఉద్ఘాటించారు మండల పరిధిలో బనిగండ్లపాడు లైబ్రరీ లో ప్రముఖ ఇంగ్లీష్ కవి శీలం భీష్మారెడ్డి ఆధ్వర్యంలో పుస్తకం ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో.సొసైటీ అధ్యక్షుడు శీలం అక్కిరెడ్డి.మధిర మార్కెట్ డైరెక్టర్ ఏడైరెక్టర్ యన్నం పిచ్చిరెడ్డి.వేమిరెడ్డి వెంకటరెడ్డి.కుడుముల వెంకటరామిరెడ్డి దేవరకొండ రాజీవ్ గాంధీ బాణాల శ్రీనివాసరావు.రోసీ రెడ్డి పెద్దమల రాంబాబు.బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి సేలం వెంకటరామిరెడ్డి మల్లికార్జున ప్రసాదు పురుషోత్తం నరసింహారావు ప్రసాదుజానీ.జనార్ధన్.ప్రసాద్ మోదుగుల సుధీర్ డేనియల్.పోలిశెట్టి పవన్ గోపి తదితరులు పాల్గొన్నారు.

## 15న జరిగే జానపద వృత్తి కళాకారుల మండల స్థాయి జయప్రదం చేయండి

- ప్రజానాట్య మండలి జిల్లా ప్రధాన కార్యదర్శి సదానంద్ పిలుపు.



**పాలేరు ఆర్సీ సెప్టెంబర్25 ప్రజా జ్యోతి:** కళ కళ కోసం కాదు.. కళ ప్రజల కోసం కళాకారుల గుర్తింపు కార్డుల, పెన్షన్లు, కళాకారుల హక్కుల కాపాడటం కోసం అక్టోబర్ 15న మండల కేంద్రంలో జరిగే జానపద వృత్తి కళాకారుల మండల సదస్సును జయప్రదం చేయాలని ప్రజానాట్య మండలి జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల సదానంద్ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలోని యడవల్లి పద్మా రెడ్డి భవనంలో జరిగిన ప్రజానాట్యమండలి పాలేరు డివిజన్ సమావేశం జరిగింది ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడటానికి ఉద్యమంలో కళాకారులు అనేక పాత్రలు పోషించారని, జనంలో ఉండి జనానికి ఎప్పుడు నిత్య నూతనంగా విరజిల్లెది. జానపదం, కోలాటం, డప్పు, భజన, రంగస్థలం, పౌరాణిక, భాగవత, బుర్రకథ, యక్ష జ్ఞానం, ఒగ్గు కథ, డోలు, రాజన్న, వాయిద్య, జానపద, గేయాలు, అనేక జానపద కళాకారులు ఈ యొక్క సదస్సులో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ప్రజానాట్యమండలి పాలేరు డివిజన్ ఇంచార్జ్ నంద్ర ప్రసాద్ మాట్లాడుతూ భవిష్యత్తు లో కళాకారులకు, పెన్షన్లు, కళాకారులకు పరికరాలు వెంటనే అందజేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సంఘం అధ్యక్షుడు మార్తి కొండల్ రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పాలేరు డివిజన్ కార్యదర్శి నందిగామ కృష్ణ, డి. పాపాచారి, వి. మల్లయ్య, ఎస్. వీరబాబు, కె. కోటేశ్వరరావు, జి. వెంకటేశ్వర్రావు, డి. రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## హత్య కేసులో జీవిత ఖైదు

**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి:** స్థానిక హత్య కేసులో సూర్యపేట జిల్లా గరిడేపల్లి మండలం,వెలిదండ గ్రామానికి చెందిన పర్వతం వెంకన్న 32సం,, కు జీవిత ఖైదు విధిస్తూ.. ll అడ్డల్. డిస్ట్రర్బ్ అండ్ సెషన్స్ కోర్ట్,న్యాయమూర్తి వెంపటి అపర్ణ తీర్పు వెల్లడించారని ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి తెలిపారు.ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం 2022 ఫిబ్రవరి 24న రాత్రి సమయంలో ఖమ్మం రూరల్ మండలం, కోదాడ క్రాస్ రోడ్డు ప్రక్కన వంటరిగా ఉంటున్న వృద్ధురాలి ఇంట్లో వున్న మేకల దొంగతనం కోసం వచ్చిన నిందుతుడిని అడ్డుకున్న వృద్ధురాలిపై దాడి చేసి హత్యచేసి మేకల తీసుకెళ్లినట్లు మృతురాలు కుమారుడు ఇచ్చిన ఫిర్యాదుపై Cr.no 69/22 U/S 302,380 కేసు నమోదు చేసి దర్యాప్తు పూర్తి చేసి అభియోగ పత్రాన్ని న్యాయంస్థానంలో సమర్పించగా..వాదోపవాదనలు విన్న న్యాయమూర్తి పై విధంగా తీర్పు చెప్పారు.ప్రాసిక్యూషన్ కు సహకరించిన ఖమ్మం రూరల్ పోలీసు అధికారులకు,ఇన్వెస్టిగేషన్ అధికారులు ఇన్స్పెక్టర్ సత్యనారాయణ రెడ్డి,ఎం.శ్రీనివాస్,అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎ.శంకర్, కోర్టు కానిస్టేబుల్ వెంకయ్య, కోర్టు లైజన్ ఆఫీసర్ ఎస్సై కె.శ్రీకాంత్, హోంగార్డ్ ఆఫీసర్ యూసుఫ్ లను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు.

# ఎర్రజెండా ద్వారానే ప్రజా సమస్యల పరిష్కారం: సీపీఎం

- ప్రజా సమస్యలు పరిష్కారం కాకపోతే పోరాటాలు ఉధృతం
- సిపిఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్...
- మల్లేపల్లి నుండి కూసుమంచి వరకు పాదయాత్ర






పాలేరు ఆర్సీ సెప్టెంబర్25 ప్రజా జ్యోతి: ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజా పోరాటాలు నిర్వహించి పోరాటాల ద్వారా పాలకుల మెడలు వంచి ప్రజా సమస్యల పరిష్కార దిశగా పోరాటాలు నిర్వహించేదే ఎర్రజెండా అని, ఎర్రజెండా ద్వారానే ప్రజా సమస్యల పరిష్కారం అవుతాయని, ప్రజా సమస్యలు పరిష్కరించకపోతే పోరాటాలు మరింత ఉధృతం చేస్తామని సిపిఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ హెచ్చరించారు. గురువారం మండలంలోని మల్లేపల్లి గ్రామంలో ఉన్న సమస్యలను సమస్యల పరిష్కారానికై సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో భారీ పాదయాత్ర నిర్వహించారు. ముందుగా మల్లేపల్లి గ్రామ సిపిఎం సీనియర్ నాయకులు చీర్ల ముత్తయ్య పార్టీ జెండాను ఊపి పాదయాత్ర ప్రారంభించారు. గ్రామంలో ప్రారంభమైన పాదయాత్ర 9 కిలోమీటర్లు పాదయాత్ర చేసి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో ఆర్ఐ రాముకి వినతిపత్రం అందజేశారు. చీర్ల రాధాకృష్ణ అధ్యక్షత జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన 6 గ్యాలరీలను అమలు చేయడంలో,. ప్రజా సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన విమర్శించారు. మల్లేపల్లి గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ విషయంలో రాజకీయాలు చేస్తున్నారని, గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ అర్హత లిస్టు 16 మందికి స్వయాన కలెక్టర్ ఆర్డర్లు ఇచ్చినా కూడా గ్రామంలో రాజకీయాలు చేసి వారికి నిరుపేదలకు ఇండ్లు ఇవ్వడంలో అధికారులువిఫలమయ్యారని, గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు అర్హత కలిగిన వారికి ఇవ్వాలని, అలాకాకుండా గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ జెండా కడితేనే ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని ప్రచారం చేస్తున్నారని ,ఈ పద్ధతి మార్చుకోవాలని కాంగ్రెస్ నాయకులకు హెచ్చరించారు. రైతులకు యూరియాను ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం రైతులను నిర్లక్ష్యం చేస్తుందని, దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, వెంటనే రైతులకు సరిపడ యూరియాను అందించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మల్లేపల్లి గ్రామ ప్రజలు స్ఫూర్తిదాయకమైన పాదయాత్ర నిర్వహించారని, మండలంలో ప్రజా సమస్యలు పరిష్కరించకపోతే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా గ్రామాల నుండి పాదయాత్రలు నిర్వహించాల్సి వస్తుందని తెలిపారు. మాజీ సర్పంచ్ తాళ్లూరి రవి మాట్లాడుతూ గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేదని, సమస్యలను పరిష్కరించాలని ఎన్నిసార్లు చెప్పినా అధికారులు పట్టించుకోవడం లేదని, అలానే రాత్రి వేళల్లో వీధిలైట్లు వెళ్లడం లేదని ఇలా ఎన్నో సమస్యల గ్రామంలో నెలకొని ఉన్నాయని ఏ ఒక్క అధికారి పట్టించుకోవడంలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు మల్లెల సన్మతరావు, బిక్కసాని గంగాధర్, యడవల్లి రమణారెడ్డి, కర్ణబాబు, మాజీ సర్పంచ్ భానోత్ భారతి, కెపిఎస్ కెవిపిఎస్ జిల్లా నాయకులు పాపిట్ల సత్యనారాయణ,డివైఎఫ్ఐ మండల కార్యదర్శి మధు, సిపిఎం మండల కమిటీ సభ్యులు గోపి వెకన్న, జవ్వాజి శీను, చిట్టూరి వెంకటేశ్వర్లు, నెల్లూరు వెంగళరావు, ఎస్ కే బాబు, సిపిఎం మల్లెపల్లి గ్రామ శాఖ సభ్యులు మాదాల చిన్న వెంకటేశ్వర్లు కాస్తాల వీరబాబు పొట్ట పెంజర ప్రసాద్, కోటమ్మ, ప్రతాప్, వెంకటేశ్వర్లు, కోటయ్య ఉపేందర్ చిన్న ముత్యాలు, మాధవరావు, , గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత రైతులకు చెక్కులు పంపిణీ చేసిన బండారు నరసింహారావు



ఎర్రుపాలెం ప్రజా జ్యోతి: తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క కృషితో ఇటీవల కరెంటు షాక్ తో మృతి చెందిన పశువుల యజమానులువెంకటాపురం గ్రామానికి చెందిన దాసరి రామారావు 1,60,000, నారాయణపురం గ్రామానికి చెందిన వెంకటరెడ్డికి, 45000 చెక్కులను, మధిర ఏఎంసీ చైర్మన్ బండారు నరసింహారావు చెక్కులు అందజేశారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొగ్గుల గోవర్ధన్ రెడ్డి , రాజుపాలెం సొసైటీ అధ్యక్షులు వెన్నపూస కృష్ణారెడ్డి వెంకటాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి గారు ఎర్రుపాలెం మండలం కెమిష్టియన్ డ్రగ్గిస్టు మండల అధ్యక్షులు కర్నాటి సుధాకర్ రెడ్డి ,శీలం వెంకటరామిరెడ్డి పిచ్చిరెడ్డి కళ్యాణ శ్రీనివాస రావు,, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బాబు బూస్పల్లి వెంకటరెడ్డి ,రాజీవ్ గాంధీ దేవరకొండ శీను , మేకల రమేష్ కంటు కృష్ణ, దోమందుల నాగేశ్వరరావు, సీతారామరెడ్డి గారు బూసుపల్లి వెంకటరెడ్డి గారు, తదితరులు పాల్గొన్నారు.

## మైసమ్మ త్రిశక్తి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

- కార్పొరేటర్ పాకలపాటి విజయనిర్మల శేషగిరి



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : స్థానిక 42వా డివిజన్ నిజాంపేట్ రాతి దర్వాజ్ వద్ద దుర్గా దేవి నవరాత్రులలో భాగంగా మైసమ్మ త్రి శక్తి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామత మండపం వద్ద మహా అన్న ప్రసాద కార్యక్రమన్నీ ప్రారంభించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు తనయుడు యంగ్ డైనమిక్ లీడర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తుమ్మల యుగందర్ స్థానిక డివిజన్ కార్పొరేటర్ పాకలపాటి విజయనిర్మల శేషగిరి ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంత రా వు కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ అశ్రీఫ్,డివిజన్ ప్రెసిడెంట్ గౌస్ పాషా,సామద్,రాంబాబు, రమేష్ షోకత్,రెహమాన్, నసీమ,పర్వీన్,పాల్గొన్నారు.

## సైబర్ నేరస్థుడిని అరెస్టు చేసిన ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి: శుక్రవారం ఖమ్మం నగరం కు చెందిన ఒక రిటైర్డ్ ఉద్యోగి బ్యాంక్ అకౌంటుల నుండి అతనికి తెలియకుండా మొత్తం 11.49 లక్షలు కాజేసిన కేసులో గతంలో అట్టి డబ్బులు జమ అయిన మ్యూల్ బ్యాంక్ అకౌంటు హోల్డర్ లను అరెస్ట్ చేయనైనది. ప్రస్తుతం అట్టి మ్యూల్ అకౌంట్లను సేకరించి అట్టి అకౌంటు లను సైబర్ ఫ్రాడ్ స్టర్ లకు,బెట్టింగ్ ఏ పి పి లకు సప్లయ్ చేసిన ఏజెంట్ అయిన రంగారెడ్డి జిల్లాకు చెందిన కావలి శ్రీనివాస్, వయస్సు 40 సవత్సరములు అనే నేరస్థుడిని ఈరోజు అతని స్వగ్రామం అయిన శంకరపల్లె లో అరెస్ట్ చేసి ఖమ్మం నకు తీసుకవచ్చి అతడిని ఖమ్మం సైబర్ క్రైమ్ కోర్టులో హాజరుపరిచి, రిమాండ్ కి తరలించారు. ఈ కేసు విచారణలో ముఖ్య పాత్ర వహించిన సైబర్ క్రైమ్ డి. ఎస్పీ, సిహెచ్ .ఆర్.వి. ఫణిందర్ ని, అట్టి టాస్క్ లో పాల్గొన్న ఎస్సెలు రంజిత్ కుమార్, విజయకుమార్ లను, కానిస్టేబుల్స్ కృష్ణా రావు, ఉదయ భాను మూర్తి లను సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ సిబ్బందిని,ఖమ్మం సి.పి సునీల్ దత్, ఐపీస్ అభినందించారు.

## ప్రజలకు వరంలా సీఎంఆర్ఎఫ్ చెక్కులు



పాలేరు ఆర్సీ సెప్టెంబర్25 ప్రజా జ్యోతి : పేదల కష్టాలు తీర్చడమే ప్రజా ప్రతినిధి నిజమైన ధర్మమని నమ్మే తెలంగాణ రెవెన్యూ గృహనిర్మాణం సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆ స్ఫూర్తిని మరోసారి ఆచరణలో చూపించారు. పాలేరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం కూసుమంచి నందు గురువారం క్యాంపు కార్యాలయం ఇంచార్జి బీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి చేతులు మీదుగా కూసుమంచి మండల పరిధిలోని 92 మంది సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు సుమారుగా 29లక్షల 73,000 విలువచేసే చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. సీఎంఆర్ఎఫ్ సహాయం అందుకున్న లబ్ధిదారుల కళ్లల్లో ఆనందభాష్పాలు కమ్ముకున్నాయన్నారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న తమకు ప్రభుత్వం అండగా నిలిచిందని భావోద్వేగంతో తెలిపారు. ఈ కార్యక్రమంలో క్యాంపు కార్యాలయం ఇంచార్జి బీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల నాయకులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, డైరెక్టర్లు మాజీ ప్రజా ప్రతినిధులు అభిమానులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## దశమ వార్షికోత్సవ, జూబ్లీ వేడుకలు



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : శుక్రవారం నేడు వైరా రోడ్డు ధన్య జాన్ ముజ్జుకోని విచారణ చర్చ్ దశమ వార్షికోత్సవ, జూబ్లీ వేడుకలు ఘనంగా జరగనున్నవని చర్చ్ విచారణ గురువులు గొర్రె ముచ్చు సురేష్ కుమార్ తెలియజేశారు. విచారణ గురువులు సురేష్ కుమార్ ఆహ్వాహన మేరకు మహాగణత శ్రీ శ్రీ శ్రీ సగిలి ప్రకాష్ మేత్రానులచే సమిష్టి దివ్య పూజ సమర్పించబడుతున్నది. కనుక భక్తులు భక్తి శ్రద్ధలతో అధిక సంఖ్యలో పాల్గొని దేవుని ఆశీస్సులు పొందగలరని అన్నారు. పూజ అనంతరం వార్షికోత్సవ సందర్భంగా సాంస్కృత పోటీ లు నిర్వహించారు. ఇందులో గెలిచిన విజేతలకు మహాగణత శ్రీ శ్రీ శ్రీ మేత్రానులు సగిలి ప్రకాష్ చే బహుమతులు అందజేయబడతాయని తెలిపారు.

## రైతులు దేశానికి వెన్నుముక రాజుపాలెం సొసైటీ అధ్యక్షులు కృష్ణారెడ్డి



ఎర్రుపాలెం ప్రజా జ్యోతి: మండల పరిధిలో గల రాజుపాలెం సహకార సంఘము లోని రైతులకు సొసైటీ అధ్యక్షులు వెన్నపూస కృష్ణారెడ్డి రుణాలను అందజేస్తూ రైతులు దేశానికి వెన్నుముకని రైతు రాజ్యమే రామరాజ్యం అని కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లవేళలా రైతులకు చేయూతను అందిస్తుందని ఆయన పేర్కొన్నారు ఎర్రుపాలెం కేంద్ర సహకార సంఘ బ్యాంకు మేనేజర్ దివ్య . మాట్లాడుతూ రాజుపాలెం సహకార సంఘంలోని 26 మంది రైతులకు గాను 16 లక్షల 50 వేల రూపాయలు అందించినట్లు ఆమె తెలిపారు..ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ సుధాకర్,క్యాషివేర్ మౌనిక,జానీ,డైరెక్టర్ బూసుపల్లి వెంకటరెడ్డి, సంఘ సెక్రెటరీ బొగ్గుల శివారెడ్డి,కుంపటి శ్రీనివాసరావు,సంఘ సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

## ఓజీ' సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సాధించింది విజయంలో సెలబ్రేషన్స్



రఘునాధపాలెం ప్రజా జ్యోతి: పవన్ కళ్యాణ్ నటించిన 'ఓజీ' సినిమా నేడు (సెప్టెంబర్ 25, 2025) విడుదలైంది. సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సా ధించింది. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఈ సినిమా భారీ విజయాన్ని సాధించడం పట్ల,రఘునాధపాలెం మండలం పాపటపల్లి గ్రామంలో గురువారం జన సేన అ ధ్యక్షులు, పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో బ్లాక్‌బస్టర్ విజయం సాధించిన సందర్భంగా అభిమానులు కేక్ కటింగ్ చేసుకొని సెలబ్రేషన్స్ చేసుకోవడం జరిగింది. మధు, ఉపేందర్,నరేష్, శ్రీను,శివ సాయి ,అరవింద్,సతీష్,తాజా, శ్రీరామ్ , కిట్టు సాయి తదితరులు పాల్గొన్నారు.